# “IMPACT OF GLOBALISATION ON TELUGU LANGUAGE IN ANDHRA PRADESH”

*Submitted by*

**Dr. K. Suresh Kumar**

**Lecturer**

**Department of Telugu,**

**G.V.S.M.Govt. Degree College,**

**Ulavapadu, Prakasam** (Dist)

**Andhra Pradesh**

*Submitted to*

**University Grants Commission (UGC) SERO**

**HYDERABAD**

**i) Brief Objectives of the Project:**

1. In view of the "**IMPACT OF GLOBALISATION ON TELUGU LANGUAGE IN ANDHRA PRADESH"** present work was aimed to achieve.

   This project involves the following objectives:

నేడు ప్రపంచ వ్యాప్త సమస్య, ప్రపంచీకరణ. ప్రపంచీకరణ మీద పెద్ద చర్చ జరుగుతోంది. ప్రపంచీకరణ ప్రభావం వలన ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ రంగాల్లో 'భాష' ఎలాంటి మార్పులకు లోనవుతుంది స్థూలంగా పరిశీలించడం. ఈ 'మైనర్ రీసెర్చ్ ప్రాజెక్ట్' ముఖ్య ఉద్దేశం.

'ప్రపంచీకరణ' అంటే ప్రజలు, భావాలు స్వేచ్ఛగా సంచరించడం అనే అర్థం వస్తుంది. అంతేకాకుండా ఎక్కడ జరిగిన ఆవిష్కరణలయినా, ప్రతి ఒక్కరు పంచుకోగల అవకాశాన్ని ఇది సూచిస్తుంది. అలాగే వినియోగదారునికి మరిన్ని ఎంపిక చేసుకొనే ప్రత్యామ్నాయ అవకాశాలు కల్పిస్తుంది. ఇక స్వేచ్ఛావ్యాపారం అనేది ఉత్పత్తిదారులకు తమ సరుకులకు, సేవలకు సులభంగా మంచి లాభసాటి అవకాశాలను కల్పించగలగడం. కాని వాస్తవంలో దీనికి భిన్నంగా జరుగుతోంది. అభివృద్ధి చెందిన దేశాలు, ముఖ్యంగా అమెరికా ప్రపంచ 'మార్కెట్'ని శాసిస్తున్నాయి. తరచి చూస్తే నాటి సామ్రాజ్యవాదమే నేడు ప్రపంచీకరణగా మన ముందు నిలిచింది. ఆనాడు పారిశ్రామికంగా, సాంకేతికంగా, ఆర్థికంగా ఎదిగిన దేశాలు ఇతర దేశాలను బలవంతంగా, భౌతికంగా ఆక్రమించుకోవడం, బలప్రయోగంతో, అధికారంతో తమ నియంత్రణలో ఉంచుకోవడం జరిగింది. ఆక్రమించుకున్న దేశాలను తమకు కావలసిన ముడి సరుకులు సరఫరా చేసే, శ్రామికులను, సేవలను సరఫరా చేసే ప్రాంతాలుగా చేసుకున్నాయి. అలాగే తమ దేశాల్లో ఉత్పత్తి అయిన సరుకులకి మార్కెట్‌గానూ వాడుకున్నాయి. ఆ క్రమంలో హింస, రక్తపాతం చోటుచేసుకున్నాయి. నేటి ప్రపంచీకరణలో హింస, రక్తపాతం లాంటివి లేకుండా, బహుళజాతి కంపెనీలు, వర్ధమాన, బడుగు దేశాల 'మార్కెట్'లను వశపరచుకున్నాయి. ఈ క్రమంలో ఈ దేశాల్లోని సామాజిక, రాజకీయ, ఆర్థిక, మత, సాంస్కృతిక రంగాలు... అసలు మనిషి నిత్య జీవితంలోని ప్రతి సందర్భాన్నీ, ఆలోచననీ ప్రభావితం చేసే పెట్టుబడిదారీ వస్తు సంస్కృతి వ్యాపించింది.

- శాసన భాషగా తెలుగు అమలు కావడం లేదు.
- కార్యనిర్వాహక రంగంలో తెలుగు అమలు కావడం లేదు.
- న్యాయవ్యవస్థలో తెలుగు అమలు కావడం లేదు.
- విద్యారంగంలో తెలుగు పరిస్థితి నానాటికీ తగ్గిపోతున్న స్థితి కనిపిస్తోంది.
- సాంకేతికంగా వస్తున్న అభివృద్ధిని తెలుగు భాషకు వినియోగించుకోవటంలో ఆలసత్వం.
- మాధ్యమాలలో తెలుగు వాడకంలో నిర్లక్ష్యం
- శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధిని తెలుగులోకి తీసుకురావడం సమర్థంగా లేకపోవడం
- భాషమీద మమకారం, గౌరవం లేకపోవడం
- మారుతున్న భాషకు సరైన వ్యాకరణం, నిఘంటువులు రూపొందికపోవటం
- ప్రతిదాన్నీ తెలుగు చేద్దాం అనే కొందరి అత్యుత్సాహం తెలుగును మరింత క్లిష్టం చేయడం.
- జాతీయ, అంతర్జాతీయ, పరరాష్ట్ర భాషల ప్రభావం ఎక్కువై తెలుగు వాడకం తగ్గడం
- ఆంగ్ల ప్రభావం వలన తెలుగు భాష కలగా పులగమై మారిపోతుండటం
- మొత్తంగా పెట్టుబడిదారుల ముద్దుబిడ్డ ప్రపంచీకరణ ప్రభావం వలన తెలుగు భాష పలు రంగాల్లో ఎటువంటి పరిణామాలకు గురౌతున్నది పరిశీలించటం ప్రధానం.

ఈ పెట్టుబడిదారీ వస్తు సంస్కృతిలో భాగంగా 'ఆంగ్లభాష' ఆధిపత్యం పెరిగిపోయింది. ఆంగ్ల భాష లేకుంటే భవిష్యత్తు లేదు అన్న భావం ప్రబలిపోయింది. ఆంగ్ల చదువులతో ఉపాధి దొరుకుతుంది, గౌరవం ఉంటుంది అనే భావజాలాన్ని అమెరికా, దాని ప్రభావంతో దేశీయ ప్రభుత్వాలు పెంచిపోస్తున్నాయి. దీని ప్రభావం వలన అనేక దేశీయ భాషలు ప్రమాదంలో పడుతున్నాయి. భారతదేశంలో 900పైగా భాషలున్నాయి. దేశంలో నాలుగు శాతం ప్రజలు 96శాతం భాషలు మాట్లాడతారు. మన దేశంలో భాషా వైవిధ్యానికి ఇది నిదర్శనం. ఆంగ్ల భాషా వ్యామోహం వల్ల ప్రపంచవ్యాప్తంగా స్థానిక భాషలు కనుమరుగవుతున్నట్లే, మన దేశంలోనూ జరుగుతోంది. భాష కనుమరుగవటం అంటే, భాషని ఆశ్రయించుకుని ఉన్న సమస్తం అంతరించటం. అందుకే ఎవరి భాషను వాళ్ళు రక్షించుకోవలసిన

అవసరం ముంచుకొచ్చింది.

ప్రపంచీకరణ మూలంగా తెలుగు భాషలో అనేక మార్పులు వస్తున్నాయి. ఈ మార్పులు భాష ఉనికికే ప్రమాదం కలిగించేవిగా ఉన్నాయి. ఈ స్థితిని ఇట్లానే నిర్లక్ష్యం చేస్తే క్రమంగా భాష కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. అందువలన ఈ పరిశోధనలో తెలుగు సమాజంలో పలు రంగాల్లో భాషలో వస్తోన్న మార్పులను స్థూలంగా వివరించటానికి ప్రయత్నించాను.

**Contribution to the society**

ప్రపంచీకరణ ప్రభావం వలన – మందు తాగటం, సిగరెట్‌లు తాగటం పెరిగింది. మహిళలపై, బాలబాలికలపై లైంగిక హింస పెరిగిపోయింది. ఆడవారిని వ్యభిచార రొంపిలోకి లాగటం ఎక్కువయ్యింది. చదువులో అసమానతలు పెరిగాయి. పిల్లల్లో సరైన ఆహార అలవాట్లు లేక ఊబకాయులౌతున్నారు. నిరుద్యోగం పెరిగిపోతుంంది. పోషకాహారం, విటమిన్ల లోపం పెరిగింది, నీటి ఎద్దడి ఎక్కువయ్యింది, పర్యావరణానికి చేటు పెరిగింది, ప్రకృతి వనరులను ఇష్టారాజ్యంగా వాడటం, వాటిని నాశనం చేయడం పెరిగింది, మానవతా విలువలు తగ్గి వ్యాపార ధోరణి పెరిగింది. పేద, ధనిక వ్యత్యాసం పెరిగింది. సాంస్కృతిక విచ్ఛిన్నం కొనసాగుతుంది. భాషలు కనుమరుగయ్యే పరిస్థితి కొనసాగుతూనే ఉంది.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రపంచీకరణ – తెలుగు భాష స్థితిగతలు అనేది ఈ పరిశోధనాంశం. ఇందులో భాగంగా ప్రధానంగా ఆంధ్రదేశంలో రాజకీయ, సామాజిక, ఆర్థిక, మత, సాంస్కృతిక, శాస్త్ర సాంకేతిక రంగాల్లో భాషా పరంగా తెలుగులో వస్తొన్న మార్పులను స్థూలంగా వివరించటానికి ప్రయత్నించాను. వాస్తవానికి పలు రంగాల్లో శాస్త్ర సాంకేతిక, సమాచార రంగాల్లో పలుకొత్త ఆవిష్కరణలు వస్తుజాలం, పదజాలం చాలా వేగంగా విస్తరిస్తొన్న కాలం ఇది. ఏమి మార్పులు వస్తున్నాయి అని కొద్దిగా ఆలోచించుకోవాడినికి కూడా వీలులేనంత వేగంగా, వస్తువులు మనిషి జీవితంలోకి, ఆలోచనల్లోకి వస్తున్నాయి. అంత విస్తారమైన వస్తుజాలం దానికి సంబంధించిన పదజాలం ఒక్కసారిగా విస్తరించటానికి పూనుకోవడం దుస్సాహసమే అవుతుంది. ఎందుకంటే అసలు భాష విషయంలో ప్రభుత్వానికే స్పష్టమైన ప్రణాళిక లేదు. ఉంటే 'తెలుగు నేల'పై తెలుగును బ్రతికించడి అని భాషాభిమానులు మొత్తుకోవాల్సిన పరిస్థితి ఎందుకొస్తుంది ? 'నర్సరీ నుండి, ఉన్నత చదువుల వరకు తెలుగు వారై ఉండి, తెలుగు

భాషతో పనిలేకుండా, తెలుగు ప్రజల పన్నుల ద్వారా చదువుకుని, విదేశాలకు వెళ్ళిపోయే సౌకర్యం ప్రభుత్వాలే కల్పిస్తుంటే ప్రభుత్వానికి భాషా దృక్పథం ఉంది అని ఎలా అనగలం ? ఇంకా ప్రైవేట్, కార్పోరేట్ బడుల్లో తెలుగులో మాట్లాడితే పిల్లలని దండిస్తుంటే, తెలుగు నేల మీద తెలుగు ఎలా నిలుస్తుంది ? ఇట్లా ఒకటి కాదు ప్రభుత్వ పరంగా రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఎన్నో లోపాలు కనిపిస్తున్నాయి. ఇటువంటి కొన్నింటిని స్థూలంగా వివరించటానికి ప్రయత్నించాను. ఇంకా ప్రభుత్వం వైపు నుంచి జరిగిన, జరగాల్సిన విషయాల గురించి పరిశోధన జరగటానికి ఆస్కారం ఉంది.

అలాగే సామాజిక రంగంలో వస్తోన్న వస్తు సంస్కృతి మీద ఎన్నో విషయాల మీద పరిశోధన అవకాశం ఉంది. అలాగే సాంస్కృతిక రంగం, శాస్త్ర, సాంకేతిక రంగం, ఆర్థిక రంగం.

అయితే దీనికొక అనువాద యంత్రాంగం ప్రతిశాఖకు ప్రభుత్వం ఏర్పరచాల్సి ఉంది. విద్యాపరంగా పాఠిక (Syllabus) నిర్ణయంలోనే ఈ మార్పులు ప్రారంభం కావాలి. సాధ్యమైనంత వరకు తెలుగు పదాలున్నప్పుడు వాటికి ప్రాధాన్యం ఇవ్వాలి. జనం వాడుకలో ఉన్న ఇతర భాషా పదాలని కొనసాగించాలి.

ఈనాటి ఆధునిక అవసరాలకు పనికి వచ్చేది, ఏ భాషా పదాలనైనా ఇముడ్చుకోగల శక్తి గలది. సంగీతానికి అనువైనది రాష్ట్ర ప్రముఖులు, ఇతర రాష్ట్ర ప్రముఖులు, విదేశీయులు మెచ్చిన భాష తెలుగు. ఇటువంటి సజీవమైన మాతృభాషని ఎందుకు ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు ? ఎవరి ప్రయోజనాల కోసం తెలుగు భాషను రాజకీయ నాయకులు, ప్రభుత్వాలు తాకట్టు పెడుతున్నారు ? పరిశోధించదగిన అంశం. ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన పలు రంగాల్లో తెలుగు వెనుకబడుతున్న విధానాన్ని స్థూలంగా వివరించాను. మరింత సూక్ష్మంగా ఆయా రంగాల్లో మరింత పరిశోధనకు అవకాశం ఉంది.

**ii.** Work done so far and results achieved and publications. If any, resulting from the work (Give details of the papers and names of the journals in which it has been published or accepted for publication):

**A Research publication is communicated to National Journal in the month of March 2016.**

**iii.** Has the progress been according to original plan of work and towards achieving the objective. If not, state reasons.

**Yes**

iv. Please indicate the difficulties, if any, experienced in implementing the project:

వివిధ రంగాల్లో ఉన్న భాషను పరిశీలించడానికి పలు ప్రాంతాలు సందర్శించడం జరిగింది. ఈ క్రమంలో వివిధ వృత్తుల వారిని అలాగే పలు రంగాల్లో ఉన్న వారిని కలుసుకొని అక్కడ వస్తోన్న మార్పులు, భాషను పరిశీలించడం వ్యయప్రయాసలతో కూడుకున్న పని. అయినప్పటికీ నా శక్తిమేర వివిధ రంగాల్లో ప్రపంచీకరణ ప్రభావం వలన తెలుగు భాషలో వస్తోన్న మార్పులను వివరించడానికి ప్రయత్నించాను.

v. If project has not been completed, please indicate the approximate time by which it is likely to be completed. A summary of the work done for the period (Annual basis) may please be sent to the Commission on a separate sheet.

**Completed**

**vi.** If the project has been completed, please enclose a summary of the findings of the study. Two bound copies of the final report of work done may also be sent to the Commission.

**Final Technical Report submitted along with this Audit report.**

**vii.** Any othis information which would help in evaluation of work done on the project. At the completion of the project, the first report should indicate the output. Such as (a) Manpower trained (b) Ph.D. awarded (c) Publication of results (d) other impact, if any

**A Research publication is communicated National Journal in the month of March 2016.**

| | |
|---|---|
| **SIGNATURE OF THE PRINCIPAL INVESTIGATOR** | **SIGNATURE OF THE REGISTRAR/ PRINCIPAL** |